క్లుప్తంగా

అన్ని రంగాల్లో రాణించాలి

కోయిల్‌కొండ: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్‌ఐ శ్రీనయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వివేకానంద యుత్ డే సందర్భంగా నిర్వహించిన రన్నింగ్ రేస్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, నాయకులు శ్యాంసుందర్, ఆంజనేయులు, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

సాయన్న విగ్రహ ఏర్పాటుకు కలిసిరావాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: పండుగ సాయన్న విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు వెనుకబడిన కులాలన్నీ కలిసిరావాలని రాష్ట్ర పీసీసీ ప్రధానకార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. హన్వాడ మండలంలోని ముదిరాజ్ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. సమావేశంలో లక్ష్మయ్య, బాలగోపి, వెంకటయ్య, నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

అడ్డాకుల: మండలంలోని పెద్దమునుగల్‌ఛేడ్, కన్మనూర్ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. కార్యక్రమంలో పెద్దమందడి బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వేణుయాదవ్, సర్పంచ్‌లు సుమతమ్మ, పద్మ, ఎంపీటీసీలు గణేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని లిటిల్‌రోజ్ పాఠశాలలో ముడా చైర్మన్ గంజి వెంకన్న క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కరస్పాండెంట్ రాంచందర్‌జీ కౌన్సిలర్ వినయ్‌కుమార్, రవీందర్‌జీ పాల్గొన్నారు.

గ్రీన్ బోర్డుల విరాళం

మిడ్జిల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శుక్రవారం దాతలు జేపీఎన్‌సీ ఇంజనీరింగ్ కళాశాలతోపాటు గ్రామస్తులు సుధాబాల్‌రెడ్డి, ఎస్‌ఐ రామ్‌లాల్‌నాయక్‌లు రూ.లక్ష వ్యయంతో సెరామిక్ గ్రీన్‌బోర్డులను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు కరన్‌జీ, చరన్, సృగ్నేష్, నామగణిపాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

అడ్డాకుల: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రవీందర్‌రెడ్డి, మున్నూర్ రమేష్, బాలనర్సిములు తదితరులు ఉన్నారు.

నేడు ప్రజావేదిక

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలులో భాగంగా నిర్వహించిన పనుల నిర్వహణకు సంబంధించి శనివారం ఉదయం 10 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద 12వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జ్యోతి తెలిపారు.

అజ్మీర్ షరీఫ్ దర్గాకు తరలిన భక్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: రాజస్తాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడానికి జిల్లా కేంద్రం నుంచి ముస్లింలు శుక్రవారం తరలివెళ్లారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో మహబూబ్‌నగర్‌కు చెందిన 50 మంది భక్తులు రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రముఖులు హాఫిజ్ ఉస్మాన్ ఖాద్రీ, మక్బూల్ ఉర్సుకు వెళ్తున్న వారిని పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మౌలానా గియాజ్‌పాష హకం షర్ఫీ, వారిస్‌పాష, ఇబ్రాహీం షర్ఫీ, మొయిన్ ఖాద్రీ, కరీం షర్ఫీ, అతీఖ్, యూసుఫ్, సయ్యద్ మొయిజుద్దీన్, హాఫిజ్ ఇలియాజ్, షాకీర్, అబ్దుల్ జబ్బార్, అబ్దుల్ నయీం పాల్గొన్నారు.

కందుల ధర రూ.7,011

దేవరకద్ర: స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం జరిగిన ఈనామ్ టెండర్లలో కందులు క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.7011, కనిష్ఠంగా రూ.6,900 ధరలు లభించాయి. సీజన్ లేకపోవడం వల్ల మార్కెట్‌లో లావాదేవీలు చాలా తక్కువగా సాగాయి.

పాండురంగానికి సేవారత్న అవార్డు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, రిటైర్డ్ లెక్చరర్ జి.పాండురంగం సేవారత్న అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శుక్రవారం అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ నిర్వహణలో 3వ సంవత్సర వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయనను జాతీయ సేవారత్న పురస్కారంతో సత్కరించారు. మాజీ ఎంపీ వేణుగోపాలాచారి, ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ పాండురంగంకు మెమోంటో అందజేసి శాలువాతో సత్కరించారు.

పకడ్బందీగా 'కంటి వెలుగు'



హస్నాపూర్‌లో వివరాలు తెలుసుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి

భూత్పూర్: గ్రామీణ ప్రాంతాల ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హస్నాపూర్‌లో నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగును ఆమె పరిశీలించారు. హస్నాపూర్, మున్సిపాలిటీలోని సిద్దాయిపల్లిలో 441 మంది కంటి పరీక్షలు చేయగా 114 మందికి కంటి అద్దాలు, 43 మంది ఆపరేషన్ కోసం రేఫర్ చేసినట్లు సీహెచ్‌ఓ రామయ్య తెలిపారు.

నవాబుపేట: కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని మండల స్పెషల్ అధికారి, జిల్లా సహకార సంఘం అధికారి సుధాకర్ సూచించారు. శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాలను మండల అధికారులతో కలిసి పరిశీలించారు.

మిడ్జిల్: మండల కేంద్రంతో పాటు అయ్యవారిపల్లిలో నిర్వహించిన కంటి శిబిరాలలో 407 మందికి కంటి పరీక్షలు చేసినట్లు మండల వైద్యాధికారిణి మనుప్రియ తెలిపారు.

అడ్డాకుల: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం కంటి పరీక్షలను నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో 218 మందికి , మూసాపేట మండలంలోని జానంపేట, కొమిరెడ్డిపల్లిలలో 418 మందికి కంటి పరీక్షలు చేయించినట్లు డాక్టర్ షబానా తెలిపారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో రెండోరోజు శుక్రవారం పది కేంద్రాల్లో 'కంటి వెలుగు' కొనసాగింది. హౌసింగ్ బోర్డు కాలనీలో మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్ తనిఖీ చేశారు.

బాలానగర్: మండల పరిధిలోని మొదంపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ జ్యోతి, జెడ్పీటీసీ కల్యాణి పరిశీలించారు.

మహబూబ్‌నగర్ రూరల్: ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఎంపీడీఓ జ్యోతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లీపూర్, ధర్మాపూర్‌లలో కంటి వెలుగు శిబిరాలను ఎంపీపీ నరేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.

కోయిల్‌కొండ: దృష్టి లోపాలను దూరం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు.



పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ జ్యోతి



హౌసింగ్ బోర్డు కాలనీలో తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్

మండల సభను బైకాట్ చేసిన సర్పంచ్‌లు



నినాదాలు చేస్తున్న సర్పంచ్‌లు

దేవరకద్ర: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సభను సర్పంచ్‌లు బైకాట్ చేశారు. గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను విత్‌డ్రా చేయకుండా అకౌంట్‌లను ఫ్రీజింగ్ చేయడంతో గ్రామాలలో చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలయ్యామని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తు సర్పంచ్‌లు మండల సభ ప్రారంభంలోనే తమ ఆవేదనను వ్యక్తం చేస్తు సభను బైకాట్ చేశారు. అనంతరం మండల పరిషత్ ముందు కొద్దిసేపు నిరసనగా నినాదాలు చేశారు. గ్రామ పంచాయతీ అకౌంట్లపై విధించిన ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలని, డిజిటల్ కీ ద్వార రాష్ట్ర ప్రభుత్వం 15 ఆర్థిక సంఘం విడుదల చేసిన గ్రాంట్స్‌ను వెంటనే గ్రామ పంచాయతీ అకౌంట్లలో జమ చేయాలని, ట్రాక్టర్ కిస్తులను ప్రభుత్వమే నెల నెల చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల నిధులను విడుదల చేయాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. మిగిలిన పనులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మండల సభను వాకౌట్ చేసిన వారిలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శివరాజు, సర్పంచ్‌లు స్వామి, శ్రీనివాసులు, యుగంధర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సక్కరి ఆంజనేయులు, రామాంజ, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

ఎంపీటీసీల మద్దతు...

డోకూర్ గ్రామానికి చెందిన బీజేపీ ఎంపీటీసీ యజ్ఞభూపాల్‌రెడ్డి, చౌదర్‌పల్లికి చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ హన్మంతరెడ్డిలు సర్పంచ్‌ల డిమాండ్‌లకు మద్దతు తెలుపుతూ మండల సభను బహిష్కరించి సంఘీభావం తెలిపారు.

సెల్‌ఫోన్ల అపహరణ

జడ్చర్ల: స్థానిక రంగారావుతోటలో గల ప్రైవేట్ హాస్టల్‌లో నివాసం ఉంటున్న ముగ్గురు యువకులకు సంబంధించిన సెల్‌పోన్లు అపహరణకు గురైనట్లు ఎస్‌ఐ లెనిన్‌గౌడ్ తెలిపారు. గురువారం రాత్రి హాస్టల్‌లోని గదిలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మూడు సెల్‌ఫోన్లను అపహరించుకెళ్లారని బాధితుడు రవి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తల్లీకూతుళ్ల అదృశ్యం.. కేసు నమోదు

రాజాపూర్: మండల పరిధిలోని తిర్మలాపూర్‌కి చెందిన గుడ్ల లక్ష్మి రెండు రోజుల క్రితం తన ఇద్దరు కూతుళ్లు వెన్నెల, అక్షితలను తీసుకుని అమ్మమ్మ గారి ఊరు జడ్చర్ల బయలుదేరింది. అయితే రాత్రి అయినా రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఆమె అమ్మమ్మ దేపల్లినర్సమ్మ ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

సమస్యలపై అధికారుల నిలదీత

దేవరకద్ర: మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై ఎంపీటీసీ సభ్యులు చర్చించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. గంట ఆలస్యంగా ఎంపీటీసీల కోరం రావడంతో మండల సభను ప్రారంభించారు. వివిధ అంశాలపై మండల సభలో చర్చించారు. ఈ సందర్భంగా గూరకొండ ఎంపీటీసీ లక్ష్మమ్మ మైక్ తీసుకుని అధికారులను నిలదీశారు. తహసీల్దార్‌లో ఉండే ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ ఇసుకను తరలించడానికి అనుమతి ఇవ్వడంపై ఆమె ఆగ్రహించారు. చెక్ డ్యాం నిర్మాణం తర్వాత బయటకు తీసిన ఇసుకను తరలించడానికి ఎలా అనుమతి ఇచ్చారని ఆమె నిలదీశారు. దీనికి స్పందించిన తహసీల్దార్ జ్యోతి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుకను ప్రభుత్వ పనులకు వినియోగించడానికి అనుమతి ఇచ్చామని తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ, దేవరకద్ర సింగిల్ విండో చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఆంజనేయులు, లక్ష్మమ్మ, మండల అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ విధానాలతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): కేంద్రంలో ప్రదాని మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలనరసింహ అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ జిల్లా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్, కృష్ణయాదవ్, అల్వాల్‌రెడ్డి, రాము, విల్సన్, గోవర్ధన్, చాంద్‌పాషా, శంకర్‌నాయక్, సంతోష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి

బాలానగర్: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునీత, టీచర్లు సునీత పాల్గొన్నారు.

ఖోఖో టోర్నీ ప్రారంభం



తలపడుతున్న విద్యార్థులు

జడ్చర్ల టౌన్: మదర్‌థెరిస్సా యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జడ్చర్ల జెడ్పీ హైస్కూల్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం పురస్కరించుకుని రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ఖోఖో టోర్నీని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, జెడ్పీ వైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్యలు ప్రారంభించారు. ఈ మేరకు మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టోర్నీ నిర్వాహకుడు జయరాజ్, వార్డు కౌన్సిలర్లు కుమ్మరి రాజు, జ్యోతి, బుక్క మహేష్, ముడా డైరెక్టర్ ప్రీతం, పీఏసీఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు మహమూద్ పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

జడ్చర్ల: పట్టణ సమీపంలో శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఓ ఆటో బోల్తాపడిన ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. పోలేపల్లి సెజ్‌లోని వివిధ పరిశ్రమలలో పనులు చేస్తున్న కూలీలను ఎక్కించుకుని జడ్చర్లకు వస్తుండగా కావేరమ్మపేట వద్ద జాతీయరహదారిపై ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడింది. ఆటోలో దాదాపు 15 మంది ప్రయాణికులు ఉండగా 5 మంది గాయాలు కాగ మిగతావారికి స్వల్పగాయాలైనట్లు తెలిసింది. వెంటనే క్షతగాత్రులను చికిత్స కోసం ఇతర ఆటోలలో ఆస్పత్రికి తరలించారు.

కూరగాయల ఆటో..

నవాబుపేట: మండల పరిధిలోని కిషన్‌గూడలో శుక్రవారం టమాటలు మార్కెట్‌కు తరలిస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. కాగా ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదన్నారు. అయితే ఆటో ధ్వంసంతో పాటు రూ.20 వేల విలువైన టమాటలు నేలపాలయ్యాయన్నారు. ఈ విషయంలో రైతు వెంకటేష్‌కు దాదాపుగా రూ. 30 వేల నష్టం జరిగిందని, రైతును ఆదుకోవాలని స్థానికులు కోరారు.

ఫిర్యాదులను పరిశీలిస్తాం

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రయాణికుల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం ప్రయాణికుల నుంచి ఫోన్ ద్వారా ఫిర్యాదులు తీసుకున్నారు. 17 మంది ప్రయాణికులు ఫోన్‌లో తమ ఫిర్యాదులు తెలియజేసినట్లు డీఎం తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో సిటీ బస్సులు నడపాలని పలువురు ఫోన్‌లో కోరారు. అదే విధంగా బస్సుల్లో సీనియర్ సిటిజన్ల, దివ్యాంగుల కోసం కేటాయించిన సీట్లలో ఇతరులు కూర్చోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మహబూబ్‌నగర్ నుంచి నవాబ్‌పేట రూట్లో అదనపు బస్సులు నడపాలని పలువురు ప్రయాణికులు ఫోన్ ద్వారా కోరారు.

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉజ్మా షాకీర్



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక ఇన్‌చార్జ్ ఉజ్మా షాకీర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్‌పై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాల పార్టీ అని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈనెల 22న నిర్వహించనున్న దళిత, గిరిజన ఆత్మగౌరవ సభతో కేసీఆర్ కళ్లు తెరిపిస్తామన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్‌ఎస్ ప్రభుత్వం వారిపై దాడులు దిగుతుందని ఆరోపించారు. సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని తెలిపారు. అంతకు ముందు దళిత, గిరిజన ఆత్మగౌరవ సభకు సంబంధించి పార్టీ కార్యాలయంలో నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, నాయకులు జహీర్ అఖ్తర్, బెనహర్, లక్ష్మణ్‌యాదవ్, సాయిబాబా, వసంత, లింగంనాయక్, నాగరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆవుదూడపై చిరుత దాడి!

హన్వాడ: మండల పరిధిలోని పల్లెమోనికాలనీ, కొత్తచెరువుతండా శివారులో పొలం వద్ద కొట్టంలో కట్టేసిన ఆవుదూడపై చిరుత దాడి చేసిన సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. తండాకు చెందిన తార్యానాయక్ ఎప్పటిలా తన పొలంలో వద్ద ఉన్న కొట్టంలో పశువులను కట్టేశాడు. రాత్రి సమయంలో చిరుత పులి దాడి చేసి ఆవుదూడను చంపి శివారు ప్రాంతంలో వదిలేసింది. ఈ విషయమై అటవీశాఖ, పశువైద్య సిబ్బందికి బాధితుడు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. చిరుతపులా..? మరే ఇతర మృగమా..? అనే కోణంలో కాలి జాడలను పరిశీలించారు.

ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

జడ్చర్ల: ఈనెల 22న బిజినేపల్లిలో నిర్వహిస్తున్న దళిత, గిరిజనుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లు రవి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నేతల దాడులను నిరసిస్తూ ఆత్మగౌరవ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరవుతారని అన్నారు.

ఘనంగా శివ మహాపడి పూజ

చిన్నచింతకుంట: మండలంలోని చిన్నవడ్డేమాన్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శివస్వాములు శుక్రవారం శివ మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సిబ్బంది నిర్వాకం



కుంట చెరువు వద్ద లభ్యమైన ఆధార్‌కార్డులు

జడ్చర్ల: ప్రజలకు పోస్టాఫీస్ ద్వార చేరాల్సిన ఆధార్ కార్డులు, ఏటీఎం కార్డులు, తదితర ధృవీకరణకు సంబంధించిన పలు రకాల కార్డులు ఓ చెరువులో ప్రత్యక్షమైన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని నాగసాల గ్రామ సమీపంలోని కుంట చెరువులో చోటు చేసుకుంది. మూడు, నాలుగు బస్తాలలో ఆయాకార్డులను తీసుకొచ్చి గుర్తు తెలియని వారు పారబోసి వెళ్లినట్లుగా స్థానికులు పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వివరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మైనార్టీ గురుకుల ఒకేషనల్ కళాశాలలో అడ్మిషన్లు



అవగాహన కరపత్రాలను ప్రదర్శిస్తున్న ప్రిన్సిపాల్

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల ఒకేషనల్ బాలుర-3 జూనియర్ కళాశాలలో మైనార్టీ విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలని ప్రిన్సిపాల్ అబ్దుల్ సమీ తెలిపారు. కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించి జిల్లా కేంద్రం రైల్వే చౌరస్తాలోని మజీద్ ప్రాంగణంలో శుక్రవారం అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాల అడ్మిషన్లకు సంబంధించిన అవగాహన కరపత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా, కార్యదర్శి మహ్మద్ యాఖూబ్, సోహైల్ ఖాన్, మహ్మద్ అజహర్, మహ్మద్ రియాజ్, షేక్ మహమూద్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో పార్టీ మీటింగ్!



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ మహేందర్‌గౌడ్

కోయిల్‌కొండ: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమని మాజీ ఎంపీపీ వై.మహేందర్‌గౌడ్ అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ సమావేశాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేయడంపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామునాయక్, బండి యాదవ్‌కుమార్, విద్యాసాగర్‌గౌడ్, జగన్‌గౌడ్, మనోజ్‌కుమార్, నాగరాజు, వెంకటయ్య, నర్సిములు, లక్ష్మణ్‌నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి



మాట్లాడుతున్న చావ రవి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రభుత్వం చేపడుతున్న పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటే ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారన్నారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాపాన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి సంఘం సభ్యుడు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కిష్టయ్య, అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి రవికుమార్, హేమంత్‌కుమార్, శంకర్‌నాయక్, కథలయ్య, చంద్రయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

కాంప్లెక్స్ పనులు ప్రారంభించాలి



దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర: మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వీరప్పయ్యస్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హైదరాబాద్‌లో దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌ను కలిశారు.

నేడు ఎమ్మెల్యే రాక...

మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం ఉదయం 11 గంటలకు జరిగే లీగ్ క్రికెట్ టోర్నీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొంటారని క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.

పశువైద్యశాలలో అక్రమ కట్టడం కూల్చివేత

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన పశువైద్యశాల ఆవరణలో కొందరు వ్యక్తులు అక్రమ కట్టడాన్ని నిర్మించడంతో వారికి ఎంత చెప్పిన వినకపోవడంతో శుక్రవారం సర్పంచ్ పార్వతమ్మ, పలువురు యువకులు గ్రామపెద్దలు కలిసి అక్రమ కట్టడాన్ని కూల్చి వేశారు. గత 60ఏళ్ల క్రితం ఇక్కడ ప్రభుత్వం నుంచి పశువైద్య భవనం నిర్మించారని, అది కూల్చి దాని స్థానంలో కొత్తది నిర్మించారు. ఈ స్థలం తమదంటూ కొంతమంది అక్రమ కట్టడానికి తెరలేపారని దీనిపై కలెక్టర్, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, దిడ్డికాడి గోపాల్, కేశవులు పాల్గొన్నారు.

మిమిక్రీ ప్రదర్శన

మిడ్జిల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం మిమిక్రీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడే బొమ్మతో మ్యాజిక్ షో నిర్వహించారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం నింపడం కోసం వివిధ రకాల ప్రదర్శనలు ఇస్తున్నామన్నారు. ఈ మేరకు మూడు సార్లు రాష్ట్ర ప్రభుత్వం అందించిన బాల రత్న అవార్డు పొందిన మణిదీప్‌రెడ్డి ప్రదర్శన ఇచ్చి విద్యార్థులను చైతన్య పరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి



పాలమూరు: పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలని బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో తిరుపతి, ఆంజనేయులు, గడ్డం నాగరాజు, కృష్ణంరాజు, దుర్గప్రసాద్, శ్రీధర్, నరేష్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ యువమోర్చా నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెన్నకేశవులు, శ్రీకాంత్, రాఘవేంద్రరెడ్డి, వీరేష్, మధు, రాంబాబు, శ్రీరామ్, ప్రవీన్, తిరుమలేష్, గణేష్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

